దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 240 | ఆదివారం 06. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## బీజేపీలోకి కొండా సురేఖ అంటూ ప్రచారం..



తొలి సమయం హైదరాబాద్

మంత్రి పదవి నుండి కొండాసురేఖను బర్తరఫ్ చేసిన తరవాత అనేక వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలో చేరతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో కొందరు బీజేపీ నాయకులు ఆమె వస్తామంటే అడ్డుకునేది లేదని చెబుతుంటే మరికొందరు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. తాజాగా బీజేపీ సీనియర్ నేత మురళీధర్ రావు కొండా సురేఖ బీజేపీలోకి వెళుతున్నారా అనే కథనంపై ఎక్స్ వేధికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ చెత్తకుప్ప కాదని ఓ రేంజ్ లో ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ సంక్షోభం ముదురుతున్న తరుణంలో, ప్రతి ఊహాజనిత రాజకీయ కథనంలోకి బీజేపీని లాగడానికి మీడియా ఎందుకంత ఆత్రుత చూపుతోందని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ సమస్యలను మొగ్గలోనే తుంచేయడానికి సహాయపడే ప్రయత్నమా అంటూ మండిపడ్డారు.

# కల్వకుంట్ల కుటుంబమా.. కాస్కోండి..



- బీఆర్ఎస్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముంచి గద్దె దిగిపోయింది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారి చరిత్రను ప్రజలు గమనించాలి
- నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- "బీఆర్ఎస్ నేతలు తెలంగాణను బందిపోటుల్లా దోచుకున్నారు.
- ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు అనేక రకాలుగా మోసపోయారు.
- విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను పూర్తి చేశాం
- టీచర్ల బదిలీల విషయంలోనూ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాం
- కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం
- తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులే..
- 'రాష్ట్రంలో 88 మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారు.
- నేనూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను.
- పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదు.
- విద్యాశాఖ కమిషన్ ద్వారా చాలా సమస్యలు పరిష్కరిస్తున్నాం.
- హైదరాబాద్‌లో అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది
- టీసీఎస్ హైపర్‌వాల్ట్, తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం
- 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో డేటా సెంటర్ ఏర్పాటు

తొలి సమయం హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నకిరేకల్‌లో నిర్వహించిన '1000 రోజుల ప్రజా పాలన ప్రగతి సభ'లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ పాలనపై, ఆ పార్టీ నాయకుల వ్యాఖ్యలపై హాట్ కామెంట్స్ చేశారు. తనకు చదువు రాదంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.. నాకు చదువు ఉందో లేదో తెలియదు కానీ, సమాజంలో ఎలా ఉండాలో సంస్కారం ఉందంటూ" మండిపడ్డారు. "నీ చదువు ఏంటో, నా చదువు ఏంటో శాసనసభ వేదికగానే తేల్చుకుందాం. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు ఇంకా రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్నారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నది కేటీఆర్ కుటుంబమేనని ఆరోపించారు. సొంత చెల్లెలు రాఖీ కట్టేందుకు వస్తే ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని మెడపట్టి గెంటిన గాడిదవు నువ్వు అంటూ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తనకు సంస్కారం ఉంది కాబట్టే ప్రజాప్రతినిధులైన కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నానని సీఎం స్పష్టం చేశారు. జైపాల్ రెడ్డి, జానారెడ్డి లాంటి పెద్దలు వదిలేయడం వల్లే వీరు ఇలా తయారయ్యారని, ప్రస్తుతం ప్రజాపాలన పోయి మళ్లీ పాపాల భైరవుడు రావాలని దీక్షలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బీఆర్ఎస్ అమలు చేసిన ఏ పథకాన్ని రద్దు చేయలేదని సీఎం స్పష్టం చేశారు. ఈ నెలాఖరులో సిరిసిల్లకు పోదామని, కదం తొక్కుదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్ల, సిద్ధిపేటలను కూడా గెలుచుకుంటామని, సిరిసిల్ల తర్వాత సిద్ధిపేటపై దండయాత్ర చేస్తామని ఘాటుగా వ్యాఖ్యానించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 నెలల్లోనే రైతుల కోసం రూ. 1.70 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. దీనిపై శాసనసభలో సమగ్రంగా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, తండ్రి- కొడుకు, మామా - అల్లుడు ఎవరొచ్చినా చర్చకు రెడీ అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనను, తమ కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ కాంగ్రెస్ దే అధికారమని సీఎం రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రజలు విజయరథం పడతారన్నారు.





## నిమ్స్‌లో ఉద్యోగులకు 'ఉచిత ఓపీ' కొనసాగింపు

- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వైద్య సేవల్లో ప్రభుత్వం ఉపశమనం
- ఎంప్లాయీస్ హెల్త్ స్కీం(ఈహెచ్ఎస్) కింద నిమ్స్‌లో అవుట్ పేషెంట్ సేవలను ఉచితం
- రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం
- లబ్ధిదారులకు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ సేవలు,
- కేవలం వెల్‌నెస్ సెంటర్లలో మాత్రమే ఓపీ సేవలను అందించాల్సి ఉంది.
- మరోవైపు రాష్ట్రంలో 12 వెల్‌నెస్ సెంటర్లు సేవలందిస్తుండగా,
- తాజాగా మరో 24 కొత్త సెంటర్లను మంజూరు

## రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ క్షీణించిపోయింది

- భూభారతి, 22ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి,
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- ఇందిరాపార్క్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా ధర్నా
- 'తెలంగాణలోని లక్షలాది ఎకరాల భూమిని 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారు.
- పేద, మధ్యతరగతి ప్రజల భూములను చేర్చడంతో వారు అల్లాడిపోతున్నారు.
- నిషేధిత జాబితాలో నుంచి భూమి తీసేయాలంటే 30 శాతం కమీషన్ అడుగుతున్నారు.
- రెవెన్యూ వ్యవస్థ మొత్తం క్షీణించిపోయింది. ఈ వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.
- కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూదొందే. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబం దోచుకుంది.



# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసే రోజులు దగ్గర్లో ఉన్నాయి

- కేసీఆర్ రాజీనామాకు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు
- తెలంగాణ తెచ్చిన ఆయన రాజీనామా చేయాలా?
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- కరీంనగర్‌లోని డా.బి.ఆర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన యువ సమరభేరీ
- ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్నే ప్రజలు బర్తరఫ్ చేసే రోజులు దగ్గరలో ఉన్నాయి.
- "నిరుద్యోగులను కాంగ్రెస్ నిండా ముంచింది.
- ఈ ప్రభుత్వ పాలనలో విజన్ కాకుండా విధ్వంసమే ఉంది.
- ఉద్యోగాలు అడిగితే ఇబ్బందులకు గురిచేస్తున్నారు.
- నోటిఫికేషన్ గురించి అడిగితే లూటిఫికేషన్ చేస్తున్నారు"



తొలి సమయం హైదరాబాద్

యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చారు.. ఒక్కటంటే ఒక్కటి అమలు కూడా చేయలేదని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 100 రోజుల్లో అన్నీ అమలు చేస్తామని డైలాగులు కొట్టారు.. 1000 రోజులు అయిపోయింది.. 100 రోజులకు 10 రెట్లయింది.. ఏం చేసినవయా..? చెప్పు అంటే ఏమీ లేదన్నారు. బకాసురుల్లాగా మేస్తున్నరు.. కుంభకర్ణుల్లాగా పంటున్నరు.. పందికొక్కుల్లాగా తింటున్నరు... అది తప్ప ఏదీ లేదు చేసింది.. ఇక మీదికెళ్లి.. తిన్నది అరగక కేసీఆర్ రాజీనామా చేయాలని తీట మాటలు మాట్లాడుతున్నారు.. ఎవరు చేయాలే.. ఎందుకు చేయలే రాజీనామా..? అని నేను అడుగుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాల్నా.. మీరు చెప్పాలే.. ఎవరు చేయాలే రాజీనామా.. అని కేటీఆర్ అడిగితే.. విద్యార్థులంతా ముక్తకంఠంతో రేవంత్ రెడ్డి అంటూ సమాధానమిచ్చారు. 100 రోజులు అని చెప్పి 1000 రోజులు మోసం చేసిన ధోకేబాజ్ (మోసగాడు)రాజీనామా చేయాల్నా లేదా.. అని అడిగారు. నిరుద్యోగులను నిండా ముంచిన లఫంగా పార్టీ కాంగ్రెస్ ఇయ్యాళ్ల పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతోందన్నారు. ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదు.. మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కేటీఆర్ ఫైర్ అయ్యారు. పేద ప్రజల భూములతో ఇవాళ కాంగ్రెస్ పార్టీ చెలగాట మాడుతోంది.

# నేడే...ఆదివాసి ఆడబిడ్డల మాన ప్రాణ రక్షణకోసం పాదయాత్ర

- పాదయాత్ర పాకాల ( కొత్తగూడెం) మడుగూడెం గ్రామం నుండి ప్రారంభమై, మృతురాలు శిరీష దశాదిన కర్మ 10వ రోజు, అనగా ఈ నెల 10వ తేదీన సంతాప సభతో ముగింపు ...
- ఆదివాసి సమాజం, సంఘాలు పాల్గొని జయప్రద చేయాలి...
- అత్యాచార బాధిత మృతురాలు ఊకె శిరీష తల్లి దండ్రులకు కోట రూపాయల ఎక్స్‌గ్రేషియా తో పాటు ఐదు ఎకరాల భూమి, శిరీష అన్నకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి..
- శిరీష అత్యాచార ఘటన వెనుక బిహారీ కూలీ మాత్రమేనా.. లేక హస్పిటల్ కు సంబంధించి ఇంకెంత మంది ఉన్నారో అనే అనుమానాలపై డి ఐ జి సజ్జనార్ ఫస్ట్ కోర్ట్ ద్వారా నిగ్గు తేల్చాలి..
- తెలంగాణ ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ



తొలి సమయం డిస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 5:

హైదరాబాద్ ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో దారుణ అత్యాచార ఘటనలో మృతి చెందిన ఊకె శిరీష తల్లిదండ్రులకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఐదు ఎకరాల వ్యవసాయ భూమి, మరియు శిరీష అన్నయ్యకు ప్రభుత్వ ఉద్యోగం వెంటనే ఏర్పాటు చేయాలని ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివాసి ఆడబిడ్డల, మహిళల, మాన ప్రాణ రక్షణకై ప్రభుత్వ స్పందించాలి అనే డిమాండ్ తో సెప్టెంబర్ 6 న పాకాల కొత్తగూడెం మండలం మడ గూడెం నుండి ప్రారంభం అవుతుందన్నారు. రోజుకు 25 కిలోమీటర్లు పాదయాత్ర ఉంటుందన్నారు, చివరకు మృతురాలు ఊకె శిరీష దశ దిన కర్మ సెప్టెంబర్ 10వ తారీకు రోజున సంతాప సభతో పాదయాత్ర ముగింపు ఉంటుంది అన్నారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతన ఆదిమ ఆదివాసి సంస్కృతి విధ్వంసం రోజురోజుకు వేగం పుంజు కుంటుందన్నారు.. ఆదివాసి విద్యా, ఉద్యోగాలు, భూములు ఏజెన్సీ రక్షణ చట్టాలు

చివరకు మా ఆడపిల్లల, మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతోంది అని ఆవేదన పడ్డారు, ఒకటి కాదు రెండు కాదు పరంపరగా కొనసాగుతుంది అన్నారు గతంలో కల్యాణి, ఊకె శిరీష తో పాటు అనేక దారుణాలు జరిగాయని గుర్తుకు చేశారు.. శిరీష దుర్ఘటన జరిగి ఇన్ని రోజులు అయినప్పటికీ ఇంత వరకు ఫస్ట్ ట్రాక్ కోర్ట్ లేదు దీనిపై సమగ్ర దర్యాప్తు లేదన్నారు ఆదివాసి రిజర్వేషన్ పై ఇచ్చిన ప్రజా ప్రతినిధులు నామమాత్రంగా వచ్చి పోయారే తప్ప సరైన బాధ్యతతో శిరీష మరణం పై పట్టు పట్టకపోవడం షోచనీయమన్నారు. రాష్ట్రం మొత్తంగా ఆదివాసి సంఘాలు, ఆదివాసి గూడాలు నిరసన ర్యాలీలు గుత్తి ర్యాలీలు చేశామని చేశామని, కానీ ప్రభుత్వం నుండి నామ మాత్రపు స్పందన రావడం వెనుక కారణం ఏమిటి అని ప్రశ్నించారు,ఊకె శిరీష అత్యాచారం వెనుక బిహారి కూలీ యేనా... లేక హాస్పిటల్ సిబ్బందికి సంబంధించి లేదా యాజమాన్యానికి సంబంధించి ఎవరైనా ఉన్నారా, లేదా ఎంత మంది అనే పలు అనుమానాలు ఉన్నాయి. కనుక వెంటనే డిఐజి సజ్జనార్ ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పరిచి క్షేత్రస్థాయిలో నివేదికను ఇవ్వాలని డిమాండ్ చేశారు..

ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్స్ లో సీట్లు కొల్లగొట్టడం అధికారులఅవినీతి పై నిరసన ధర్నాలు చేశామని, అందుకు బాధ్యులు అయిన అవినీతి అధికారుల పై చర్యలకు బదులు ఆదివాసి సంఘాల నాయకుల పై మరియు మరియు నాపై కేసులు నమోదు చేయడాన్ని, ఆదివాసి సమాజం సమాజం , మరియు ఆదివాసి ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వం ఓ సవాల్ విసిరింది అని భావించాలని నిప్పులు చెరిగారు, మడగూడెం లోని ఆదివాసి ఇలవేలుకు బాల కుమారస్వామి దేవుడి అపహరణ చేశారని దానిపై పోలీస్ స్పందన లేక పోవడం ఏమిటని, ఈ సంఘటన లన్ని ఆదివాసి లను అపహాస్యం చేస్తున్నట్లు గా భావిస్తున్నాం అన్నారు, అందుకే ఆదివాసి సమాజాన్ని జాగృతం చేస్తున్నామని అన్నారు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మై పత్తి అరుణ్ కుమార్ మరియు ఆదివాసి ప్రజాసంఘాలు పిలుపుమేరకు ఆదివాసి విద్యార్థుల సమస్యలు జీవో నెంబర్ 3 మరియు జీవో నెంబర్ 109 పునరుద్ధరణ కోసం త్వరలో జరగబోయే ఏటూరు నాగారం ఐటీడీఏ మార్చి పాస్ట్ కార్యక్రమానికి

ఆదివాసి విద్యా ,ఉద్యోగ ,మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, సబ్బండ సామాజిక సంఘాలు సహకరించి జయప్రదం చేయాలి అన్నారు



## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకుని సంతోషంగా జీవించండి: ఎస్సై రాజ్ కుమార్

**తొలి సమయం /కొత్తగూడ ( మహబూబాబాద్) 05 ఆగష్టు 2026**




చిన్నచిన్న వివాదాలు జీవితాంతం కక్షలకు, శత్రుత్వాలకు దారితీయకుండా ఇరువర్గాలు పరస్పరం చర్చించుకుని రాజీ మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ ప్రజలకు సూచించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ కేసుల్లో రాజీకి అవకాశం ఉన్న కేసుల పరిష్కారం కోసం సెప్టెంబర్ 12న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవడం కంటే పరస్పర కక్షలు, విభేదాలను పక్కనపెట్టి రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు. ఇరువర్గాల అంగీకారంతో రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో సంబంధిత వ్యక్తులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత ఉన్న కేసులకు సంబంధించిన ఇరువర్గాలు సెప్టెంబర్ 12న జరిగే లోక్ అదాలత్‌కు హాజరై తమ కేసులను పరిష్కరించుకుని ప్రశాంతమైన, సంతోషకరమైన జీవితాన్ని కొనసాగించాలని కొత్తగూడ పోలీసులు విజ్ఞప్తి చేశారు

## లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డా. రామనర్సయ్య జన్మదిన వేడుకలు

### ఉపాధ్యాయులు చింతల మానస - సురేష్ ఆర్థిక సహకారంతో దాట్ల స్కూల్ విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాల పంపిణీ





**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 05;**

తొర్రూర్ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ ఎస్. రామనర్సయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, పండ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఉపాధ్యాయులు చింతల మానస – సురేష్ ల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కే. పాషా చేతుల మీదుగా చిన్నారులకు బ్యాగులు, పలకలు, నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాషా మాట్లాడుతూ దాత చింతల సురేష్ దంపతులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని, విద్యార్థులకు అవసరమైన సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు, సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు ప్రైవేట్ కు వెళ్లకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. దాత చింతల సురేష్ మాట్లాడుతూ సేవే మార్గం, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తూనే ఉంటామని అన్నారు. డాక్టర్ రామనర్సయ్య సేవా స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అనంతరం దాత చింతల సురేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిత, రవీందర్, కవిత, తేజశ్రీ, మాధవి లత, విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

### ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ యుగంధర్



**తొలి సమయం: కేసముద్రం (మహబూబాబాద్),సెప్టెంబర్ 5:**

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల రూపొందించిన నిబంధనలను మీసేవ కేంద్రాల్లో ఖచ్చితంగా అమలు చేయాలని మహబూబాబాద్ జిల్లా ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ యుగంధర్ అన్నారు.శనివారం కేసముద్రం మండలంలోని పలు మీసేవ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని, ఇటీవల ప్రభుత్వం ధృవీకరణ పత్రాలను త్వరితగతిన ఆమోదించేందుకు గ్రామపాలన అధికారులు మరియు రెవెన్యూ ఇన్ స్పెక్టర్లకు యాప్ అందుబాటులోకి తీసుకొనివచ్చిందన్నారు.మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లో చెక్ లిస్టులు,రశీదులు వినియోగదారులకు ఇవ్వకూడదని హెచ్చరించారు.నిబంధనలను అతిక్రమించిన మీసేవ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవన్నారు. అధిక రుసుములు వసూలు చేయవద్దని, నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు.సేవలు పొందే విషయంలో వినియోగదారులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే మీసేవ టోల్ ఫ్రీ నెంబరు 1100లో సంప్రదించాలని కోరారు.

## అజ్మీర్ సింగ్ పంజాబ్ రైతాంగ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు

- అజ్మీర్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం
- న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్

**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 05:**



పంజాబ్ కు చెందిన అజ్మీర్ సింగ్ సుదీర్ఘకాలం విప్లవోద్యమంలో కొనసాగాడని, ఖలిస్తాన్ తీవ్రవాదానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడి వాళ్ల టార్గెట్ కూడా గురయ్యాడని, పంజాబ్ విప్లవోద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన అజ్మీర్ సింగ్ అలుపెరుగని విప్లవ యోధుడని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్ అన్నారు. ఈరోజు బయ్యారం పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 2వ తేదీన చనిపోయిన న్యూడెమోక్రసీ సీనియర్ కేంద్ర నాయకులు అజ్మీర్ సింగ్ సంతాప సభను పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ ప్రసంగిస్తూ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్గా పనిచేసిన అజ్మీర్ సింగ్ పంజాబ్ రైతాంగ ఉద్యమంలో కూడా కీలకమైన పాత్ర పోషించాడని, ఆయన రాజకీయ జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా విప్లవ రాజకీయ విధానాలకు దృఢంగా కట్టుబడి నిలిచాడని అన్నారు. మతోన్మాద ఫాసిజం కోరలు చాస్తున్న నేటి పరిస్థితుల్లో దేశం కమ్యూనిస్టు విప్లవకారుల వైపు చూస్తున్నదని,ఈ స్థితిలోఅజ్మీర్ సింగ్ లాంటి కాకలు తీరిన విప్లవ యోధుడి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమని ఆయన అన్నారు. అజ్మీర్ సింగ్ ఆశయమైన దోపిడీ లేని సమసమాజం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు గౌని ఐలయ్య, మండల వెంకన్న, నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ మురళీకృష్ణ, జడ సత్యనారాయణ, ఇడంపాక శ్రీశైలం,పుల్లన్న, మైల యాకన్న,హెచ్ లింగ్యా, ఊడుగుల లింగయ్య, గుజ్జ దేవేందర్, బోనగిరి మధు, బట్టు చైతన్య,చిర్ర యాకన్న పాల్గొన్నారు..

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్వి విద్యార్థుల ర్యాలీ

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 05**






ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి. జిఓ 97 రద్దు చేయాలి.వనపర్తి ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని బి ఆర్ ఎస్ వి వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా శుక్రవారం ఆయన ఆధ్వర్యం లో వనపర్తిలో విద్యార్థులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, యువత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన 2 లక్షల ఉద్యోగాలు, రూ.4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీలు, రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, యూత్ కమిషన్, రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.విదేశీ విద్యకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రూ.25 లక్షల ఆర్థిక సాయం, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే +ూ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హామీలన్నీ అమలు చేయాలి.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వై వనపర్తి ఇన్‌చార్జి సూర్యవంశం గిరి, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి సునీల్ వాల్మీకి, శివ గౌడ్, సిరివాటి శంకర్, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్,మాజీ కౌన్సిలర్ ఉంగుళం తిరుమల్ తదితరులు మాట్లాడారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయడంతోపాటు యూత్ డిక్లరేషం లోని హామీలన్నింటినీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ప్రేమనాథ్ రెడ్డి, చిట్యాల రాము, గాలిగల్ల క్రాంతికుమార్, జీవీ ప్రసాద్, విజయ్ మోహన్, అలీమ్, జోయబ్ హుస్సేన్, యుగంధర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, నాగరాజ్, బేధడి కుమార్, ఇమ్రాన్, మునికుమార్, అస్లాం, అఖిలేందర్, చంద్రశేఖర్, మంద రాము, రవి, సంతోష్‌తో పాటు, పట్టణ నాయకులు వివిధ మండల నాయకులు, పలు సర్పంచులు, పలువురు బిఆర్ఎస్, బిఆర్ఎస్వి నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యువజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షర బాటలో నడిపించి, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకునేలా చేసే శిల్పి - ఉపాధ్యాయుడు

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 05**






తరగతిగది నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్తును నిర్మించే అద్భుతమైన శక్తి గురువుకే స్వంతం అని పాన్గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం రోజు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామ సర్పంచ్ తలకంటి ప్రభాకర్ రెడ్డి గారు గురువులను పూలదండలు సాలువులతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన టీచర్స్ డే మీటింగ్ సందర్భంగా తలకంటి ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ బుసిరెడ్డిపల్లి మాట్లాడుతూ,, భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త మరియు, ఆదర్శ ఉపాధ్యాయుడు ఆయన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మనం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 05న ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు, గురువు అంటే అజ్ఞానమని చీకటిని తొలగించి జ్ఞానమని వెలుగును ప్రసాదించేవారు అని అన్నారు, తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే ఆ జన్మకు సార్థకతను చేకూర్చే బాధ్యతలను ఉపాధ్యాయులు తీసుకుంటారని అన్నారు, కేవలం పుస్తకాలలోనే పాటలు మాత్రమే కాకుండా జీవితంలో ఎలా జీవించాలి మంచి నడవడిక క్రమశిక్షణ నైతిక విలువలను నేర్పేది ఉపాధ్యాయులు అని అన్నారు, ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, ఆ భవిష్యత్తును శిల్పిలు మన ఉపాధ్యాయులు అని అన్నారు, డాక్టర్లు ఇంజనీర్లు, సైంటిస్టులు, నాయకులు ఇలా సమాజంలో ఎన్నో ఉన్నత స్థానంలో ఉన్న వారైనా ఒకప్పుడు ఉపాధ్యాయులు వద్ద విద్యను అభ్యసించిన వారిని అన్నారు, మన ఎదుగుదలకు నిరంతరం శ్రమించే మన ఉపాధ్యాయుల పట్ల సదా గౌరవాన్ని కృతజ్ఞతలు కలిగి ఉండడమే మనవారికి ఇచ్చే నిజమైన కానుకని అన్నారు, భవిష్యత్తులో విద్యార్థులు మంచి ప్రణాళిక బద్ధంగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు, అనంతరం ఉపాధ్యాయులను పూలమాల శాలువలు కప్పి సన్మానం చేశారు, పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు బహుమతి 5000 రూపాయలు ఇచ్చి సన్మానం చేశారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, నాగయ్య, శ్రీనివాసులు, రమేష్, డాకేశ్వర్ గౌడ్, భారతి, శిరీష, బాలిశ్వర్, సాములు మీరు వెంట ఉప సర్పంచ్ లలిత కర్ణ, గ్రామ యువకుడు సూర్యవంశం రాము, గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అప్రమత్తతతో పాటు వ్యక్తిగత భద్రత కూడా ముఖ్యమే..

### తొర్రూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

**తొలి సమయం (మహబూబాబాద్)తొర్రూర్ సెప్టెంబర్ 5**



తొర్రూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, లాకప్, రైటర్స్ రూమ్ తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ మరియు సిబ్బంది విధులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐతో స్టేషన్ పరిధిలోని పోలీసింగ్ అంశాలపై ఎస్పీ సమీక్షించారు. జజుచీూ ఆన్‌లైన్ ప్రక్రియలు, **Digital Hour** వినియోగం, సీసీ కెమెరాల పర్యవేక్షణ, రాత్రి వేళల్లో పెట్రోలింగ్, గ్రామాల సందర్శనలు తదితర అంశాలపై చర్చించారు. స్టేషన్ పరిధిలోని **Suspect Sheets, Rowdy Sheets** నిర్వహణ, వాటిలో ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడం, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర తనిఖీలు, నిఘా మరియు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. అలాగే గుడుంబా తయారీ, విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని, అక్రమ మద్యం నియంత్రణకు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా **Drunk and Drive** తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్, వాహన తనిఖీలను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాల ఏర్పాటు, అనుమతులు, భద్రతా చర్యలు, నిర్వాహకులతో సమన్వయం తదితర అంశాలపై కూడా వివరాలు తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌లోని పోలీస్ సిబ్బంది సంఖ్య, వారి విధులు, బాధ్యతలు తదితర వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. స్థానిక బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా అవసరమైన రక్షణ పరికరాలు, విధి నిర్వహణకు సంబంధించిన సరైన లాఠీ, రక్షణ వస్తువులు వెంట తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల భద్రత ఎంత ముఖ్యమో, విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది భద్రత కూడా అంతే ముఖ్యమని ఎస్పీ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అప్రమత్తతతో పాటు వ్యక్తిగత భద్రతా ప్రమాణాలను కూడా తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, విధుల పట్ల పూర్తి బాధ్యత, అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రురర్ సీఐ గణేష్, సిబ్బంది ఉన్నారు.

## మా గౌరారం సమస్యలు, అభివృద్ధిపై కొంచెం దృష్టి పెట్టండి ఎమ్మెల్యే



**తొలి సమయం, (మహబూబాబాద్) బయ్యారం సెప్టెంబర్ 5**

బయ్యారం మండల పరిధిలోని గౌరారం గ్రామస్తులు శాసనసభ్యులు కోరం కనకయ్యకు తమ గ్రామ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఏకరు పెడుతూ దరఖాస్తు చేసుకున్నారు.. గౌరారం నుండి వినోబా నగర్ వరకు తారు రోడ్డు అధ్వాన్నంగా ఉన్నది, వ్యవసాయ పనులకు అర్ధరాత్రి అపరాత్రి ప్రయాణం చేసే వారికి. ఆరోగ్యరీత్యా రాత్రికి రాత్రి పట్టణ కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు ఉన్నాయని వాపోయారు. అదేవిధంగా గ్రామంలో త్రాగునీటి సమస్య ఉన్నదని వెంటనే ట్యాంకు ఏర్పాటు చేయాలని అన్నా వినోబా నగర్ వ్యవసాయ భూములకు మట్టి రోడ్డు మరమ్మతు ముత్యాలమ్మ గుడి నుండి గుడ్ల పెల్లి వీరభద్రం పొలం వరకు మంజూరి చేయాలి అన్నారు , కోడిపుంజుల తండా ప్రభుత్వ స్కూలు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. గౌరారం సర్పంచ్ గ్రామ ప్రజలు సామూహికంగా శాసనసభ్యులు కోరం కనకయ్యకు దరఖాస్తు చేసుకున్నారు, కనుక వెంటనే బయ్యారం మండల మారుమూల ఇంటీరియర్ గ్రామాలు, గౌరారం, మరియు కోడిపుంజుల తండా అభివృద్ధికి నిధులు మందూరు చేసి ఆ గ్రామాల ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు.

## నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులకు అండగా బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి

- **గ్రామస్తులతో కలిసి సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లిన జయపాల్ రెడ్డి**
- **ముంపు గ్రామంగా ప్రకటించేంత వరకూ... అండగా నిలుస్తామని భరోసా**



**తొలి సమయం కరీంనగర్, సెప్టెంబర్ 5:**

నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులకు బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి అండగా నిలిచారు. కరీంనగర్ లో నిర్వహించిన యువ గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడింట్ కేటీఆర్ హాజరయ్యారు. నగరంలోని త్రిదా హోటల్లో కేటీఆర్ ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులను ఆయన కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. ముంపు గ్రామ బాధితుల సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపూర్ గ్రామస్తుల సమస్యలను సమూలంగా వివరించారు. కాగా సాను కూలంగా స్పందించిన కేటీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ముంపుగ్రామంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. నారాయణ పూర్ గ్రామస్తులకు అండగా నిలుస్తానని... జయపాల్ రెడ్డి భరోసా కల్పించారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం ముంపుగ్రామ బాధితులకు బోజన వసతి కల్పించారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహానికి స్థలం కేటాయించండి

- **వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి ప్రజా సంఘాల వినతి**
- **వరంగల్ ప్రజా సంఘాల నాయకులు**



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 5**

హన్మకొండ జిల్లా కేంద్రంలో ప్రజాయుద్ధ నౌఖ గద్దరన్న విగ్రహం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ కు ప్రజా సంఘాల నాయకులు ఇచ్చిన వినతిపత్రాన్ని వెంటనే ఎమ్మెల్యే ఫార్వర్డ్ చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటులో గద్దరన్న పాత్ర కీలకమైందని అలాంటి గద్దరన్న ఆశయ సాధనలో భాగంగా ఆయన విగ్రహాలను రాష్ట్రమంతా ఏర్పాటు చేసుకొని పీడిత ప్రజల విముక్తిలో భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ స్థాపన కమిటి చైర్మన్ కోండ్ర నర్సింగరావు, బిసి జాక్ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, డి బి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్, గజాల గోవర్ధన్, గద్దర్ సాంబయ్య, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అద్భుతం...

### ఓర్వలేని బీజేపీ నేతలు

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్05**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంబరాలను చూసి జీర్ణించుకోలేక బీజేపీ నాయకులు అర్థంలేని ఆరోపణలతో ప్రెస్‌మీట్లు పెడుతున్నారని పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలపై పూర్తి అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని, వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్‌తో పాటు రైతు సంక్షేమం, మహిళా సంక్షేమం, విద్య, వైద్యం తదితర రంగాల్లో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. పెబ్బేరు అభివృద్ధి విషయానికి వస్తే గతంతో పోలిస్తే బస్టాండ్‌లో గణనీయమైన మార్పులు వచ్చాయని, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కూడా చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. నూతన ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయని, ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ ఏర్పడి కేవలం ఎనిమిది నెలల సమయం మాత్రమే అయిందని, ఈ స్వల్ప




కాలంలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. మున్ముందు మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బైపాస్ సమస్యపై కేంద్రం చొరవ తీసుకోవాలి పెబ్బేరు బైపాస్ రహదారి సమస్యపై కూడా కాంగ్రెస్ నాయకులు బీజేపీపై ప్రశ్నలు సంధించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున జాతీయ రహదారి సమస్యల పరిష్కారానికి కేంద్రంతో మాట్లాడి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత బీజేపీ నాయకులపైనే ఉందన్నారు. పెబ్బేరు ప్రాంతంలో డివైడర్, ఫ్లైఓవర్ లేదా అవసరమైన ఇతర రహదారి సదుపాయాలు కల్పించి విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చిన విషయాన్ని చూసి మీరు కూడా కిషన్‌రెడ్డికి వినతిపత్రాలు ఇవ్వడం మాత్రమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ నాయకులకు సూచించారు. పెబ్బేరు అభివృద్ధి కోసం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మహబూబ్‌నగర్ హైవే అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా సర్వీస్ రోడ్డు, ఇతర సదుపాయాలు కల్పించే విషయంలో దగ్గరుండి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులు విమర్శలు చేసినా, చేయకపోయినా కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్యనే ఉంటుందని నాయకులు అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేస్తారని చెప్పారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాబోయే రోజుల్లో పెబ్బేరు ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కౌన్సిలర్లు శివసాయి,తాటికొండ కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ కుమార్, జగదీశ్వర్ రెడ్డి,శివ తదితరులు పాల్గొన్నారు

# మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ధారావత్ నెహ్రూ

- **ఉప్పరపల్లి పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికిగాను 52 మంది విద్యార్థుల చేరిక.**
- **ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి బాటలు.**
- **ఉత్తమ ప్రతిభకు ప్రభుత్వ పురస్కారం**

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 5:**

ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచుతూ,విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచి పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉప్పరపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల హెచ్ఎం ధారావత్ నెహ్రూ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో కేవలం 23 మంది విద్యార్థులు ఉండగా.. నెహ్రూ ప్రత్యేక చొరవతో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను 73 మందికి చేర్చారు. ఒక్క ఏడాదిలోనే 50



మంది విద్యార్థుల నమోదు పెరగడం పాఠశాల అభివృద్ధిలో ఆయన చేసిన కృషికి నిదర్శనంగా నిలిచింది. విద్యార్థుల నమోదును పెంచేందుకు గ్రామంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, సదుపాయాలపై వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విద్యార్థుల నమోదు పెంపుతో పాటు పాఠశాల అభివృద్ధికి చేసిన విశేష కృషిని గుర్తించిన అధికారులు ధారావత్ నెహ్రూను మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి గ్రామస్థులు,తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నెహ్రూ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎంఈఓ కాలేరు యాదగిరి, జడ్పీహెచ్ఎస్ ఉప్పరపల్లి ప్రధానోపాధ్యాయులు కాట్రగడ్డ చంద్రశేఖర్, సంపత్ రెడ్డి, బోళ్ళ దూరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులే భవిష్యత్తుకు పునాది ప్రైవేట్ మోజు వద్దు సర్కార్ బడిలోనే చేరండి

- **తొర్రూర్ పట్టణ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్**
- **గురువు అంటే జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి**
- **విద్యార్థుల హృదయాలను తాకిన సోమ రజని రాజశేఖర్ ప్రసంగం**
- **సర్వేపల్లి విగ్రహానికి పూలమాల ఉపాధ్యాయులకు ఘన సత్కారం**

**తొలి సమయం - తొర్రూర్, సెప్టెంబర్ 05;**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు తొర్రూర్ పట్టణ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజినీ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డా. సర్వేపల్లి విగ్రహానికి పూలదండ వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సోమ రజినీ రాజశేఖర్ మాట్లాడుతూ... గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదు, ఒక విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి అని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితాలను సరైన మార్గంలో నడిపించే గొప్ప బాధ్యత గురువులదేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందించే విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, నైతికత విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, గురువుల మార్గదర్శకత్వంలో కష్టపడి



చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించడం ఖాయమని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరికీ తీసిపోరని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు, మార్గదర్శకత్వం అందితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సత్తా మన విద్యార్థుల్లో పుష్కలంగా ఉందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రతి గురువుకు హృదయపూర్వక టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ బ్యాడ్జీలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ గురువులకు స్వయంగా గ్రీటింగ్ కార్డులు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు పీఎం శ్రీ పాఠశాలలో ఎంతో ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సర్వేపల్లి ఆశయాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**ఇల్లందులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థి, యువ పోరుబాట ర్యాలీ.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 05:**

ఇల్లందు, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన వైఫల్యాలను, యువతకు ఇచ్చిన హామీల అమలులో జరిగిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "విద్యార్థి, యువ పోరుబాట" కార్యక్రమాన్ని ఇల్లందు నియోజకవర్గంలో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు, ఇల్లందు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఇల్లందు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, నిరుద్యోగ యువత, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే



అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే యువత, విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోత్ బిందుతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వలలో ఎస్ఐ ఆర్ గ్రామసభ



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 5:**

ఎస్ ఐ ఆర్ గ్రామ సభ కల్వల గ్రామ పంచాయతీ కార్యక్రమంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం మండల రెవెన్యూ అధికారి వివేక్ హాజరయ్యారు. కల్వల గ్రామ సర్పంచ్ శ్రీమతి వేల్పుల సుజాత రామచంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో బి ఎల్ ఓలు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల సుజాత మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సందర్భంగా గ్రామంలో ఉన్న ఓటరు జాబితా సమస్యలపై చర్చించడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారు అభిలాషించారు.

## పెబ్బేరు పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్వో డాక్టర్ భాస్కర్ నాయక్



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 5**

పిహెచ్‌సి ఈ రోజు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సందర్శించిన శ్రీ.గౌ.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ తనిఖీ చేసినారు, ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు, అలాగే సీజనల్ వ్యాధుల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, రాకుండా ప్రతి మంగళ వారం మరియు శుక్రవారం రోజు అందరూ డ్రై డే కార్యక్రమం నిర్వహించాలనీ వైద్య సిబ్బందికి చెప్పినారు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ ఆఫీసర్ కొరత ఉన్నందున ఇద్దరిని నియమించాను, తొందరలో కొత్త డాక్టర్ ను కూడా నియమిస్తానని చెప్పినారు ఇట్టి కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి, ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్, నర్సింగ్ రావు సార్, హెల్త్ సూపర్వైజర్ పార్వతి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ ఫార్మసిస్ట్ కుమారి, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన షాబానా సుల్తానాకు అభినందనలు



**తొలి సమయం/కొత్తగూడ ( మహబూబాబాద్) 05 ఆగష్టు 2026**
విద్యా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నిరంతరం సేవలందిస్తూ, ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఎం.డి. షాబానా సుల్తానా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెను అభినందిస్తూ, విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, సమాజ అభ్యున్నతికి చేస్తున్న సేవలకు ఈ అవార్డు తగిన గుర్తింపని పేర్కొన్నారు. విద్యను ఆయుధంగా చేసుకుని మరింత సేవ చేయాలని, భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బానోత్ రమేష్, ఉపాధ్యాయుడు నిఖిల్, అంగన్వాడీ టీచర్ భారతి, విజయ తదితరులు పాల్గొని షాబానా సుల్తానాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఇల్లందులో పోలీసుల ముమ్మర తనిఖీలు.





**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 05:**
ఇల్లందు, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసులు శుక్రవారం రాత్రి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వ్యాపారులు రాత్రి 10 గంటల తర్వాత దుకాణాలు మూసివేయాలని, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా కొనసాగుతుందని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ సురేష్ కోరారు.

## బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య.





**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 05:**
ఇల్లందు, ఇల్లందు మండలం సుభాష్‌నగర్ గ్రామపంచాయతీలో నూతనంగా ప్రతిష్ఠిస్తున్న బొడ్రాయి (నాభిశిల), ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బానోత్ రాంబాబు, సర్పంచ్ వల్లాల మంగమ్మ నర్సయ్య, నాయకులు వడియాల చిట్టిబాబు, రాంచంద్రు, అల్లాడి నర్సింహరావు, సొసైటీ డైరెక్టర్ కునుసోత్ రాము, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, తాటి భిక్షం, శ్రీను, దండుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

**ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 05:**
ఇల్లందు, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఇల్లందు మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదల సంక్షేమాన్ని విస్మరించి కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమైందని ఎమ్మెల్యే విమర్శించారు. పేదల కోసం ఏమీ చేయని గత పాలకులకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిజమైన ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని పేర్కొన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు గృహజ్యోతి, యువ వికాసం, చేయూత తదితర ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ పేదలకు




అండగా నిలుస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రైతు భరోసా, రైతు బీమా ద్వారా పెట్టుబడి సాయం అందిస్తూ రైతులను ఆదుకుంటోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో 4,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇళ్లు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి రైతు భూమికి సాగునీరు అందించడమే తన ప్రధాన లక్ష్యమని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రతిపక్షాలు వంటా వార్పు కార్యక్రమాల పేరుతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వారి అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామాల్లోని ప్రతి గడపకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్, ఐదు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షుడు బోళ్ళ సూర్యం, 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత పేరుతో మహిళను మోసం చేసి రూ.1.40 లక్షలు దోచుకున్న ముఠా అరెస్ట్

**తొలి సమయం, టేకులపల్లి; సెప్టెంబర్, 05:**
టేకులపల్లి, పిల్లలు లేని మహిళకు చిన్నారిని దత్తత ఇస్తామని నమ్మించి రూ.1.40 లక్షలు తీసుకుని మోసం చేసిన ముఠాను టేకులపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ముందస్తు పథకం ప్రకారం మహిళను భయభ్రాంతులకు గురిచేసి నగదుతో పరారైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరంగూడకు చెందిన గౌరిగారి ప్రమీలకు వివాహమై ఎనిమిదేళ్లు అవుతున్నా పిల్లలు లేరు. ఇటీవల చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో తన ఇన్‌స్టాగ్రామ్‌లో పిల్లలను దత్తత తీసుకుని పెంచుకుంటానని పోస్టు చేసింది. దీనిని గమనించిన ఖమ్మంకు చెందిన ఓ వ్యక్తి ఆమెను వాట్సాప్‌లో సంప్రదించి, తనకు తెలిసిన వారి వద్ద మగ శిశువు ఉన్నాడని, రూ.4 లక్షలకు దత్తత ఇస్తారని నమ్మించాడు. తన వద్ద అంత మొత్తం లేదని ప్రమీల చెప్పడంతో రూ.1.40 లక్షలు ఇస్తానని అంగీకరించింది. ఈ విషయాన్ని సదరు వ్యక్తి తన పరిచయస్తుడైన లక్ష్మీదేవిపల్లి మండలం లక్ష్మీపురానికి చెందిన వేదలపల్లి రాంబాబుకు చెప్పాడు. బాబును దత్తత ఇచ్చే పేరుతో డబ్బులు తీసుకుని, అనంతరం గొడవ జరిగినట్లు నటించి అక్కడి నుంచి పరారయ్యేలా పథకం రూపొందించారు. ఈ పథకంలో భాగంగా రాంబాబు తన కుమారుడు రోహిత్, తాటి నాగార్జున, ఈసం రాంబాబు తదితరులను చేర్చుకున్నాడు. అలాగే చిన్నారి తల్లిదండ్రులైన



మడివి వెంకటేష్, శారదలను కూడా ఒప్పించి, పని పూర్తయిన తర్వాత ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఇస్తామని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 4న సంగారెడ్డి నుంచి ప్రమీల దత్తత కోసం వస్తున్నట్లు సమాచారం అందడంతో, నిందితులు సూచించిన ప్రాంతానికి చేరుకున్నారు. మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో ప్రమీలతో పాటు మరో మహిళ అక్కడికి రాగా, చిన్నారిని చూపించారు. అనంతరం ఆమె నుంచి రూ.1.40 లక్షలు తీసుకున్నారు. వెంటనే నిందితులు ముందస్తు పథకం ప్రకారం గొడవపడుతున్నట్లు నటించి మహిళలను భయభ్రాంతులకు గురిచేశారు. చిన్నారి తల్లిదండ్రులను కారులో అక్కడి నుంచి పంపించి, నగదు తీసుకున్న వ్యక్తితో కలిసి నిందితులు ద్విచక్ర వాహనాలపై పరారయ్యారు.ఈ ఘటనపై ప్రమీల ఫిర్యాదు మేరకు టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం బొమ్మనపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు, తమను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన నిందితులను పట్టుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

**అరెస్టయిన నిందితులు**
1. వేదలపల్లి రాంబాబు (40), లక్ష్మీపురం
2. వేదలపల్లి రోహిత్ (23), లక్ష్మీపురం
3. తాటి నాగార్జున (23), బంగారుచెలక
4. ఈసం రాంబాబు (30), లక్ష్మీపురం
5. మడివి వెంకటేష్ (40), లక్ష్మీపురం
6. మడివి శారద (35), లక్ష్మీపురం

ఈ కేసులో మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.
స్వాధీనం చేసుకున్నవి
రూ.1,40,000 నగదు
రెండు ద్విచక్ర వాహనాలు
నాలుగు మొబైల్ ఫోన్లు
కేసును ఛేదించిన టేకులపల్లి సీఐ బి. సత్యనారాయణ, ఎస్ఐ కె. తిరుపతితో పాటు పోలీసు సిబ్బందిని ఇల్లందు డీఎస్పీ యు. వెంకన్నబాబు అభినందించారు.

## ఖాకీల మధ్యలో టాపర్లకు సన్మానం - దంతాలపల్లి ఎంజెపిలో ఏఎస్ఐ దొరసాని స్పెషల్ అటెండెన్స్

**--ప్రతిభను గుర్తించిన అమ్మ ఫౌండేషన్**

**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 05;**
దంతాలపల్లి ఎంజెపి బీసీ గురుకుల పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఎమ్. శివతేజ మరియు ద్వితీయ స్థానంలో నిలిచిన ఏ. చరణ్ చారి ల తల్లిదండ్రులకు శాలువా కప్పి, ప్రశంసా పత్రం మరియు మెమెంటో అందజేశారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కానిస్టేబుల్ కొమ్ము లోకేష్ సౌజన్యంతో ఒక్కో విద్యార్థికి రూ.1000 నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.
ఈ నగదు మరియు ప్రశంసా పత్రాలను దంతాలపల్లి ఏఎస్ఐ షేక్ దొరసాని మేడం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. విద్యార్థుల కష్టాన్ని గుర్తించి ప్రోత్సహించడం వల్ల మరింత మంది విద్యార్థుల్లో స్ఫూర్తి నిండుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ షేక్ దొరసాని మేడం మాట్లాడుతూ






విద్యార్థులు మంచిగా చదువుకొని వారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మనం జీవితంలో ఏ స్థాయికి వెళ్లినా మర్చిపోకూడదని సూచించారు. గురువుల త్యాగం, కృషి వల్లే నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నామని, గురువును గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొమ్ము లోకేష్ ఆర్థిక సహాయం అందించి, వెనుకబడిన విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచేందుకు కృషి చేస్తుండడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ఎంజెపి బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, దంతాలపల్లి ఏఎస్ఐ షేక్ దొరసాని, కానిస్టేబుల్ శ్యామ్, కానిస్టేబుల్ కొమ్ము లోకేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు వ్యాపార అవకాశాలపై అవగాహన

**తొలిసమయం, వరంగల్ సెప్టెంబర్ 5**
ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రస్తుత, ఔత్సాహిక సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఎంఎస్ఎంఈ కు వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించేందుకు వరంగల్‌లో ఎంటర్‌ప్రెన్యూర్ అవేర్‌నెస్ అండ్ స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఎస్సీ-ఎస్టీ హబ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ హెచ్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు, +వవీ పోర్టల్, ప్రభుత్వ రంగ సంస్థల కొనుగోలు అవకాశాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ హెచ్ హైదరాబాద్ అధిపతి ఎస్. సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఎంఎస్ఎంఈ లకు నిరంతర సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టీఐసీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ధరావత్ ఇతర జిల్లాల్లోనూ ఇటువంటి కార్యక్రమాలకు సహకరిస్తామని పేర్కొన్నారు.




కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ డీజీఎం గంగాధర్, ఎన్ఎండీసి సీఎజీఎం బి. వెంకటేశ్వర్లు, ఎఫ్సిఐ అధికారి కె. రాజేంద్ర ప్రసాద్, ఈసిఐఎల్ డీజీఎం షేక్ వజీర్ అహ్మద్, డీఐసి జీఎం నరసింహమూర్తి, యూనియన్ బ్యాంక్ ఎల్‌డీఎం జీవన్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ డా. ధరంసోత్ సీతారాం నాయక్ తదితరులు పాల్గొని పారిశ్రామికవేత్తలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన ఓపెన్‌హౌస్‌లో పారిశ్రామికవేత్తల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు

# గురువు లేకుంటే దేశానికి భవిష్యత్తు లేదు

**---అమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో మాజీ జెడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు**

**తొలి సమయం - తొర్రూరు, సెప్టెంబర్ 05**
దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రూరు మండలం అమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ సమాజ అభివృద్ధికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పలయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లయ్య, ఉపాధ్యాయులు సరిత, గౌసియా, సారయ్య, సునీత, రాములు, నాగరాజు, కృష్ణ, లక్ష్మయ్య,



నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 900068954...